# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 10 డిసెంబరు, 2025 | పేజీలు :06


## 1064 టోల్‌ఫ్రీ నంబరుతో అవినీతికి అడ్డుకట్ట

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి అవినీతి నిరోధక దినోత్సవం ను పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలన్నారు. మనమంతా నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలనిపిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పనిచేయించుకోవడం ప్రజల హక్కు , ఆ హక్కును లంచం తో కొనవద్దని స్పష్టం చేశారు.

# 'నిర్మల్'లోని ఆరు మండలాల్లో నిషేధాజ్ఞలు

**ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్ :** జిల్లాలో ఈనెల పదకొండవ తేదీన(గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా,ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు.తొలి విడత ఎన్నికలు జరిగే ఆరు మండలాలు ఆయిన దస్తురాబాద్,ఖానాపూర్,పెంబి,కడెం,లక్ష్మణచందా,మామడ ల పరిధిలో నేటి సయంత్రం ఐదు గంటల (17:00 గం.లు) వరకు తప్పనిసరిగా అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు.గడుపు ముగిసిన తర్వాత బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదు.

### నిషేధాజ్ఞలు అమలు

ఎన్నికలు సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ ఆరు మండలాల్లో నిషేధాజ్ఞలు ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి(సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్) అమలులోకి వస్తాయి.ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేదం..

### మద్యం దుకాణాలు బంద్

ఈ రోజు సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్,ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలపో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. కాగా మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను 11వ తేదీ,గురువారం ఉదయం ఏడు గంట నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడుతుంది.పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నాడు) సాయంత్రం ఓట్లను లెక్కించి, ఫలితాలు వెలువడనున్నాయి. అందరూ సహకరించాలన్నారు.



## మూల మలుపుల వద్ద బొగ్గు కుప్పలను తొలగించండి..

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ రోడ్డు మూల మలుపుల వద్ద ఉన్న బొగ్గు కుప్పల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే రోడ్డు ప్రక్కన ఉన్న ప్రమాదకర బొగ్గు కుప్పలను తొలగించేందుకు అర్జీ వన్ యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ రోడ్డు మీదుగా జనగామ, సుందిల్ల, ముస్త్యాల గ్రామాలకు చెందిన ప్రజలు, వాహన దారులు నిత్యం తమ అవసరాల నిమిత్తం గోదావరిఖని కి వెళుతుంటారని, అదేవిధంగా సింగరేణి ఉద్యోగులు గోదావరి ఖని నుంచి వివిధ గనులకు విధులకు హాజరు కావడానికి ఈ రోడ్డు నుంచి వెళ్తారని ఆయన తెలిపారు. ఈ రోడ్డు మూల మలుపుల వద్ద బొగ్గు కుప్పలను పోయడం వల్ల లారీలు వెళ్ళడం వల్ల దుమ్ము ధూళి తో వాహన దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. బొగ్గు కుప్పల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున యాజమాన్యం స్పందించి అక్కడ నుంచి వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రోడ్డు పై దుమ్ము ధూళి లేవకుండా వాటర్ ట్యాంక్ తో నీటిని స్ప్రే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.




## అవినీతి రహిత సమాజమే లక్ష్యం

**ప్రజాపక్షం/కరీంనగర్:** అవినీతి రహిత సమాజం మనందరి లక్ష్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

## రాష్ట్రాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి




### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు హామీని నిలబెట్టుకుని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియాగాంధీదేనని,దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబానికి చెందిన సోనియా నిబద్ధత, దార్శనికత కలిగిన నాయకురాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని రంగాలలో వెనకబాటుకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ఏర్పాటు చేసిందని అన్నారు. యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో సోనియా చిరస్థాయిగా వుంటారని పేర్కొన్నారు.వివాదాలకు తావు ఇవ్వకుండా దేశ ప్రధానమంత్రి గా అవకాశం వచ్చినా ఆమె తిరస్కరించారని,సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ ఉండేదే కాదని గత ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ఎన్నో వేదికలపై చెప్పిన విషయాన్ని అడ్లూరి గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలకపాత్ర పోషిస్తున్నారని దానిలో భాగంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వాహణ ద్వారా విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకు రూ.6 వేల కోట్ల వడ్డీభారం ప్రభుత్వం మోస్తున్నప్పటికీ రాష్ట్రాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 60 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.దినేష్,శైలేందర్ రెడ్డి,వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, జక్కు రవీందర్, సింహరాజు ప్రసాద్, జె.సుముఖ్, అప్పం తిరుపతి, స్తంభంకాడి గణేష్, ఎండి.షబ్బీర్, బి.పోచయ్య, బొంది లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కోత

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యం పేట 11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో బుదవారం విద్యుత్ వైర్లకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు మల్యాల ట్రాన్స్కోఏ ఈ దయా నంధ్ ఒక ప్రకటనలో తెలిపారు.దీని వలన మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో ముత్యంపేట, గుడి పేట వ్యవసాయబావులకు ,గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ఏ ఈ వివరించారు.ఈ విద్యుత్ అంతరాయనికి వినియోగదారులు , రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

## విజయ్ దివస్ తెలంగాణ ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయం

### మాజీ ఎమ్మెల్యే దాసరి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో డిసెంబర్ 9వ తేదీకి అత్యంత ప్రాధాన్యత ఉందని, ఈ రోజును విజయ్ దివస్ గా జరుపుకుంటున్నామని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈనాటి విజయ్ దివస్ ను పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ వద్ద గల అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, తదుపరి పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషంట్లకు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నవంబర్ 29న తెలంగాణ సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, తమ ప్రాణాన్ని పణంగా పెట్టారని, కేసీఆర్ గారు చేపట్టిన ఈ 11 రోజుల ఆమరణ దీక్ష అత్యంత తీవ్రమైందని, ఆయన ఆరోగ్యం విషమించడంతో తెలంగాణ ప్రాంతం అగ్నిగుండంగా మారుతుందని అప్పటి యూపీఏ ప్రభుత్వం తన నిఘా వర్గాల ద్వారా తెలుసుకుందని వివరించారు. ఫలితంగా, పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని అప్పటి కేంద్ర హోం మంత్రి పి.



చిదంబరం డిసెంబర్ 9న చారిత్రక ప్రకటన చేయడం జరిగిందని, ఈ కారణంగానే ఈ రోజును విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.

## శాంతియుత ఎన్నికలే పోలీసుల లక్ష్యం

### చట్ట ఉల్లంఘనలపై సీఐ శశిధర్ రెడ్డి హెచ్చరిక

**ప్రజాపక్షం /మందమర్రి :** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భద్రతా భావం కల్పించేందుకు మందమర్రి సర్కిల్ పరిధిలో పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించారు. డిసెంబర్ 17న జరగనున్న మూడో విడత ఎన్నికలను పురస్కరించుకొని సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో చిర్రకుంట, పులిమడుగు, గుడిపెల్లి వెంకటాపురం గ్రామాల్లో ఈ కవాతు జరిగింది. పోస్టులు చేసే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు పోలీ సులకు సహకరించి ఎన్నికలను ప్రశాంతంగా ముగించాలని కోరారు. మందమర్రి, రామ కృష్ణాపూర్, కాసిపేట్, దేవా పూర్ స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం /దండేపల్లి :** గుండెపోటుకు గురై అనారోగ్యంతో బాధపడుతున్న తమ చిన్ననాటి మిత్రునికి తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన గొల్ల రాయ మల్లుకు 198889 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు అందరూ కలిసి రూ. 46 వేల ఆర్థిక సాయం అందజేశారు. తమతో చదువుకున్న వారు ఎవరు కష్టాల్లో ఉన్నా మిత్రులందరూ కలిసి ఇదే విధంగా ఆదుకుంటామని తెలిపారు. సిటిమేన్ సత్యం, వేమునూరి సత్యనారాయణ, గుండా రమేష్, నర్సింగం, గోలి సురేష్ పాల్గొన్నారు.

## డిజిటల్ వైలెన్స్ పడకుండా జాగ్రత్తలు

### డా.సి.పద్మిని కుమార్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో మహిళలపై జరుగుతున్న డిజిటల్ వైలెన్స్ గురించి అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం రోజున జగిత్యాల గైనక్ ప్రసూతి మరియు గైనకాలజికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.జగిత్యాల గైనక్ ప్రసూతి మరియు గైనకాలజికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డా.సి.పద్మిని కుమార్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న డిజిటల్ వైలెన్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళలపై జరుగుతున్న ప్రస్తుత అడ్వాన్స్ టెక్నాలజీతో పీటీసీ అరచేతిలో ప్రపంచాన్ని చూపిస్తున్న ఫోన్ ద్వారా ఇంటర్నెట్, సోషల్ మీడియా, వాట్సాప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్,





ట్విట్టర్ యాప్స్ ద్వారా మహిళలపై జరుగుతున్న వైలెన్స్ ను స్త్రీలు ఎలా ఎదుర్కోవాలో వాటి బారిన పడకుండా ఏ విధంగా కాపాడుకోవాలో ఎక్కడ మనల్ని మనం నియంత్రించుకోవాలో అనే విషయాలను వివరించడం జరిగిందని డా.సి.పద్మిని కుమార్ తెలిపారు.జగిత్యాల గైనక్ ప్రసూతి మరియు గైనకాలజికల్ అసోసియేషన్ సెక్రెటరీ డా.ఎన్.సంగీత రాణి, డా.జి సుశీల, డా. శ్రీలత, డా. రజిత, ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ రజిత పాల్గొన్నారు.

## సిఎంఆర్ రైస్ సరఫరా గడువు లోగా పూర్తి చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** రబీ సీజన్ కి సంబంధించి సీఎంఆర్ రైస్ సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సిఎంఆర్ రైస్ డెలివరీ పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సకాలంలో అందించాలని, సీఎంఆర్ సరఫరాలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, గడువులోగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలోని రైస్ మిల్లులలో ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారం రా రైస్, పాలిష్ రైస్ నాణ్యత లోపం వంటి సమస్యలు పరిష్కరించి ఎటువంటి సమస్యలు లేకుండా



త్వరితగతిన సి.ఎం.ఆర్. ను గడువు లోగా పూర్తి చేయుటకు ఎఫ్.సి. ఐ అధికారులకు సూచించారు. రైస్ మిల్లర్లకు సంబంధించి రోజువారీగా రిజిస్టర్ నమోదు చేయాలని, గన్ని సంచుల కోతలు, నెంబర్స్ నమోదు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు.జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్,ఎఫ్.సి. ఐ . డివిజనల్ మేనేజర్ రవి ప్రకాష్, మేనేజర్ ఎఫ్. సి . ఐ.క్వాలిటీ కంట్రోల్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## యువత సమయం కేటాయించి రక్తదానం చేయాలి

### బి2 ఫౌండేషన్ అధ్యక్షుడు బెజ్జంకి నరేష్



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ప్రతీ ఒక్కరు కనీస బాధ్యతగా భావించాలని బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జంకి నరేష్ ఉద్ఘాటించారు. పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలికి అత్యవసర శస్త్ర చికిత్స నిమిత్తం రెండు యూనిట్ల రక్తం అవసరం కాగా బి2 ఫౌండేషన్ ఆద్వర్యంలో మంగళవారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, సమయాభావం వల్ల రక్తదాతలు రక్తదానం చేయడానికి ముందుకు రావడంలేదని, దీనివలన అత్యవసర సమయంలో రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రక్తదాతల ఆలోచన విధానం వలన రోగులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతసమయాన్ని కేటాయించి మరీ రక్తదానం చేయాలని యువతను కోరారు. కాగా 41వసారి రక్తదానం చేసి నరేష్ యువతకు ఆదర్శంగా నిలిచాడు. ఆయనతో పాటు నాగులమల్యాల సతీష్ అనే యువకుడు సైతం రక్తదానం చేశాడు.

## కంటి పరీక్షలు

**ప్రజాపక్షం/బాల్కొండ :** మండలంలోని కిసాన్‌నగర్ లయన్స్ భవనంలో మంగలవారంబాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించి ఆర్మూర్ లయన్స్ కంటి ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ పుణ్యరాజు 20 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో మోతిబిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ కంటి ఆస్పత్రికి తరలించారు. క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, జోనల్ చైర్మన జీవన్, క్లబ్ అధ్యక్షులు దినేష్ పటేల్, కోశాధికారి వంశీరెడ్డి, రమాకాంత్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల అవగాహనపై పోలీసుల విస్తృత ప్రచారం

**ప్రజాపక్షం/బాల్కొండ :** గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా వారిలో చైతన్యం తీసుకరావటానికి బాల్కొండ పోలీసు బృందం మంగళవారం పిఎస్ పరిధిలో పెద్ద ఎత్తున అవగాహన శిబిరాలను ఏర్పాటు చేసింది. ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు వంటి అనేక చోట్ల ప్రజలనుద్దేశించి ఈ శిబిరాలను నిర్వహించారు. ఎన్నికల్లో కొంతమంది నేరాలకు పాల్పడే అవకాశముందని ఇందులో భాగంగా మీ కుటుంబ సభ్యులు డిజిటల్ అరెస్ట్ అయ్యారని, విడిచి పెట్టడానికి బ్యాంకు లావాదేవీలు జరుపుతూ డబ్బులు పంపమని డిమాండ్ చేస్తుంటారని ఈ టైపు మోసాలకు ఎవరు గురి కావద్దని పోలీసులు సూచించారు. అనుమానిత ఫోన్ కాల్స్‌పై, తక్షణమే స్థానిక పిఎస్‌లో గానీ, నేషనల్ సైబర్ సెక్యూరిటీ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ శిబిరంలో హెడ్‌కానిస్టేబుల్ వాసుదేవ్, భాస్కర్, రమేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## స్వప్న హాస్పిటల్‌లో క్లిష్టమైన హైరిస్క్ కేసులకు విజయవంతమైన శస్త్రచికిత్సలు

### నిర్మల్ పట్టణంలోని స్వప్న సుపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్‌లో మూడు అద్భుతాలు..!

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని స్వప్న సుపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ క్లిష్టమైన వైద్య సవాళ్లను ఎదుర్కొని,మూడు హైరిస్క్ కేసుల్లో విజయాలను సాధించింది.తెలంగాణ,మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు చెందిన ప్రజలకు అత్యాధునిక న్యూరో,ఆర్థోపెడిక్ సేవలను అందిస్తున్న ఈ హాస్పిటల్,నిస్సహాయ స్థితిలో వచ్చిన ముగ్గురు రోగులకు ఉన్నత స్థాయి శస్త్రచికిత్సలు చేసి,వారికి పూర్తి ఆరోగ్యాన్ని అందించింది.అదిలాబాద్‌కు చెందిన అన్వరి బేగం అనే వృద్ధురాలికి ప్రమాదంలో భూజం,తుంటి ప్రాక్చర్‌తో పాటు వెన్నెముకలోని కొంత భాగం విరిగినటుగా గుర్తించారు.ఆమెకు ఉన్న అధిక రకతపోటు(160/90 ఎంఎంహెచ్‌జీ పైన), అధిక చక్కెర (300 ఎంజీ/డిఎల్),గుండె సమస్యల కారణంగా,ఈ శస్త్రచికిత్స అత్యంత ప్రమాదకరమైనదిగా భావించబడింది.అందుకే,ఇతర ఆసుపత్రులు చికిత్సకు నిరాకరించాయి.నిర్మల్ పట్టణంలోని స్వప్న హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నాలం శశికాంత్,డాక్టర్ సచిన్ బాబు బీరధర్,డాక్టర్ రాహుల్,డాక్టర్ నిఖిల్ బృందం ముందుగా ఆమ ఆరోగ్యాన్ని స్థిరీకరించి,కేవలం 90 నిమిషాలలో ఆరు స్క్రూలను ఉపయోగించి వెన్నెముక శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.



మరో కేసులో,25 ఏళ్ల రాకేష్ రోడ్డు ప్రమాదంలో తలకు గాయమై,చికిత్స తరువాత కూడా మాట కోల్పోయి, జీవితంలో నిస్సత్తువకు లోనయ్యాడు,స్వప్న హాస్పిటల్‌కు తీసుకురాగా,వైద్యులు మెదడులో తీవ్రమైన రక్తస్రావాన్ని గుర్తించి వెంటనే అత్యవసర శాస్త్ర చికిత్స నిర్వహించారు.సకాలంలో స్పందించి,అత్యాధునిక పరికరాల సహాయంతో డాక్టర్ శనికాంత్ నాలం,డాక్టర్ సచిన్ బీదర్,డాక్టర్ నిఖిల్ బృందం చేసిన విజయవంతమైన ఆపరేషన్ తరువాత రాకేష్ కోలుకొని,తిరిగి మాట్లాడగలిగాడు,ఆరు రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్ళాడు.అలాగే లోకేశ్వరం మండలానికి చెందిన ప్రతాప్ సింగ్‌కు వాంతులు,ఫిట్స్ వంటి లక్షణాలతో ఎం.ఆర్.ఐ చేయగా మెదడులో ట్యూమర్(గడ్డ)ఉన్నట్లు తేలింది.మైక్రోస్కోప్‌తో చేసే ఇటువంటి సంక్లిష్ట బ్రెయిన్ సర్జరీలకు సాధారణంగా రోగులు వందల కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సి ఉంటుంది. దీంతో వైద్యులు ధైర్యంగా రిస్క్ తీసుకుని,కంప్లీట్ బ్రెయిన్ ట్యూమర్ ను విజయవంతంగా తొలగించారు.

చికిత్స అనంతరం పేషెంట్ ఆరోగ్యంగా డిశ్చార్జ్ అ య్యారు.ఈ మూడు క్లిష్టమైన కేసులను విజయవంతం గా పూర్తి చేయడం ద్వారా,నిర్మల్ పట్టణంలోని స్వప్న సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ స్థానిక ప్రజలకు నాణ్యత,నమ్మకంతో కూడిన అత్యాధునిక,క్లిష్టమైన వైద్య సేవలను అందిస్తున్నట్లు మరోసారి నిరూపించింది.

# పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ హాజరైనారు. వారు, సురేష్‌గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సోనియాగాంధీ కాం గ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలుగా సుదీర్ఘకాలంగా పనిచేశారనీ, అంతేకాకుండా యూపీఏ ప్రభుత్వంలో రెండుసార్లు ప్రధానమంత్రిగా అవకాశం వచ్చిన ఆ పదవిని తృణపాయంగా వదులుకొని మన్మోహన్ సింగ్ ను ప్రధానిగా చేసి భారతదేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంస్కరణలు చేసిన ఘనత ఆమెకే దక్కిందని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు బూతగడ్డ సంపత్ తుమ్మల సుభాష్ రావు అమ్రేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు ఫణీంద్ర భూపతి నక్క సతీష్ సంతోష్ మానుపాటి రవి నల్లాల సురేష్ ఫయాజ్ మరియు మైనార్టీ నాయకులు నదీమ్ హకీమ్ ఫిరోజ్ ఖాన్ పసి మసూద్,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నిర్మల్ :** తెలంగాణా ప్రధాత,త్యాగమూర్తి సోనియా గాంధీ జన్నదిన వేడుకలను నిర్మల్ పట్టణంలో ఈరోజు ఘనంగా నిర్వహించారు. స్థానిక మెటర్నిటీ హాస్పిటల్‌లో పండ్లు పంపిణీ చేశారు. టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ మాట్లాడారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆర్జుమండ్‌అలీ,రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నందేదపు చిన్ను,జిల్లా మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జునైద్,ఆకుల హరీష్,మతిన్,అర్షాద్, కైజర్, ఇమ్రాన్ ఉల్లా, సమరసింహా రెడ్డి,వాసవి,లక్ష్మీ,సాయిప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి :** మందమర్రి పట్టణంలో సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు



పొల్లూరి లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు ఎండి పాషా, మంకు రమేష్, మంద తిరుమల్, మాయ తిరుపతి, గోగుల రాజయ్య, ఎండి సుకుర్, కనకం రాజు, బుర్ర ఆంజనేయులు, బూడిద శంకర్, జమాల్పూర్ నర్సోజి, బండి శంకర్ గౌడ్, ఎర్ర రాజు, వడ్లూరు సునీల్ కుమార్, రాయబారం కిరణ్, వెంకటేష్, సామ్యూల్ కిరణ్, లక్ష్మణ్, రాజేష్, శ్రీనివాస్, షరీఫ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావు అన్నారు. మామడ మండలం పొన్కల్ గ్రామంఓ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రా మస్తులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజల కోసం ఆస్తులను, ప్రాణాలను త్యాగం చేసిన చరిత్ర సోనియా గాంధీ కుటుం బానిదని అన్నారు.ప్రధాని పదవిని మన్మోహన్ సింగ్ కు త్యాగం చేసిన ఘనత సోనియా గాంధీదని కొనియాడారు. 60 ఏళ్ళ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియా గాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,నిర్మల్ వ్యవసయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ్‌రెడ్డి,గంగారెడ్డి,నర్సారెడ్డి సెల్కం శేఖర్ కోట్ల శేఖర్,తదితరులు ఉన్నారు.



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడారు. 60 ఏళ్ల ఆకాంక్షలను నిజం చేసిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆశలకు ప్రాణం పోసి మా గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రదాత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, చొప్పదండి ప్రకాష్,ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, గడ్డం నరసయ్య, గొప్ప దేవయ్య, వెంకటరమణ, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విఠల్‌రెడ్డితో భామ్ని తండా సర్పంచ్ రోహిదాస్

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భామిని తండా గ్రామానికి ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోబడిన రోహిదాస్ వార్డు సభ్యులు మాజీ శాసనసభ్యులు జి.విట్టల్‌రెడ్డిని కలవడం జరిగింది.విఠల్ రెడ్డి మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేసి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి ఫారుక్ అహ్మద్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న,నాయక్ ఆర్ పుండలిక్ కారోబరి అప్పారావు,డావుజాదవ్‌మాన్సింగ్,ఉపసర్పంచ్ జాదవ్ అమర్ సింగ్,గ్రామ పెద్దలు ఉన్నారు.

## ఎన్నికల ప్రచారానికి తెర

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం గడుపు ముగిసింది.ఈ నెల 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో మండలంలో ఎన్నికల నియమావళిప్రకారం సర్పంచ్,వార్డు సభ్యుల ప్రచారం మంగళవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రచారం ముగించి నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు.తొలి విడత ఎన్నికల్లో సుమారు 6 మండలాల్లో మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి సుమారు ఐదు గురు,అంతకంటే ఎక్కువ గుమిగూడటంనిషేదమని అధికారులు చెప్తున్నారు. మొదటి విడత ఎన్నికలు 11న నిర్వహించి ఆదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు.

## 700 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖఅన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్నికలలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు, సిబ్బందికి సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

## హక్కులు, బాధ్యతలు ఆచరణలో పెట్టండి

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:**అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా,నిర్మల్ పట్టణంలోని వేదం గ్లోబల్ హై స్కూల్‌లో విద్యార్థులకు పౌర హక్కులు,బాధ్యతలపై అవగాహన కార్యక్రమం ముందస్తుగా నిర్వహించారు.భారతదేశ పౌరులుగా మన హక్కులతో పాటు బాధ్యతలను కూడా గౌరవించుకోవడం ఎంత అవసరమో ఈ కార్యక్రమంలోఓ వివరించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి,డిఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి ప్రధాన అతిథులుగా హాజరయ్యారు.సీనియర్ సివిల్ జడ్జి రాధిక మాట్లాడుతూ,"పిల్లల్లో పౌర హక్కులు,బాధ్యతలపై అవగాహన పెంచే కార్యక్రమాలు స్కూళ్లలో జరగడం నేను మొదటిసారిగా చూస్తున్నాను.ఇటువంటి కార్యక్రమాల ద్వారా మన పిల్లలు కూడా తమ హక్కులు,బాధ్యతలు గురించి స్పష్టంగా తెలుసుకుంటారు.ఇది ఎంతో అభినందనీయమైన కార్యక్రమం అని ప్రశంసించారు.ఆమె కొనసాగిస్తూ,మన రాజ్యాంగంలో ఉన్న హక్కులు,బాధ్యతలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా,వాటిని ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. పిల్లలు చిన్నప్పటి నుంచే దేశం పట్ల గౌరవం, బాధ్యతా భావం,చట్టాల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని కోరారు.ఏ సమస్య వచ్చినా కృంగిపోకుండా,పరిష్కారం కోసం ప్రయత్నించే ధైర్యం కలిగి ఉండాలని సూచించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి బాలికల విద్య ప్రాముఖ్యతను వివరించారు.ఒక అమ్మాయి చదువుకుంటే సమాజం,కుటుంబం అభివృద్ధి చెందుతాయన కొనియాడారు.విద్య అనేది అన్యాయాన్ని ఎదుర్కొవడానికి,మానవ హక్కులను కాపాడడానికి అత్యంత శక్తివంతమైన ఆయుధమని ఆయన వెల్లడించారు.విద్యార్థులు ఒకరినొకరు ఆదుకోవాలని,సమానత్వాన్ని ప్రోత్సహించాలని,ఏ చిన్నారులు వెనుకబడకుండా చూడాలని ఆయన సూచించారు.పాఠశాల నిర్వహణ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ఏర్పాటు చేసింది.పాఠశాల ప్రతినిధి భూపాల్,అకాడమిక్ డైరెక్టర్ శ్వేత అతిథులను ఆహ్వానించి వారి విలువైన సందేశాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

**ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్ :** జిల్లాలో మూడు విడతలుగా జరగనున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ తరపున అన్ని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్ తెలిపారు.ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ముందస్తు చర్యల భాగంగా రౌడీ షీటర్లు,అపరాధ ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ఇప్పటికే బైండోవర్ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించడమే కాకుండా,పోలీసుల హాజరు,కట్టుదిట్టమైన భద్రతా చర్యలను ప్రజలకు స్పష్టంగా చాటిచెప్పామని ఆమె తెలిపారు.ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా,క్రమశిక్షణ చర్యలు అమలు చేయబడతాయని ఎస్పీ వివరించారు.నిఘా బృందాలు,స్ట్రైకింగ్ ఫోర్స్,మొబైల్ టీమ్‌లు పరస్పర సమన్వయంతో పనిచేసేలా పక్కా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.అభ్యర్థులు,కార్యకర్తలు,ఓటర్లు ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ,"శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ మా ప్రధాన ధ్యేయం.ప్రజలు ఎలాంటి భయాందోళన లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి" అని తెలిపారు.

## పేద విద్యార్థినికి హరీష్‌రావు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సమక్షంలో సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ దక్కించుకొని ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్న దళిత పేద బిడ్డ సౌజన్యకు కాలేజీ ఫీజు కోసం రూ.1,50,000 ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేసినట్లు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్‌రెడ్డి



తెలిపారు. హరీష్‌రావు ఎంబిబిఎస్ విద్యార్థిని సౌజన్యకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఏలాంటి అవసరమున్న తనను సంప్రదించాలన్నారు. మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు అభిలాష్ రంగినేనిలు పాల్గొన్నారు.

## పిజి పరీక్షలు రీ—షెడ్యూల్

**ప్రజాపక్షం/కరీంనగర్:** శాతవాహన విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, వారు ప్రధానంగా యుజిసి నెట్, సెట్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారని అందుకే పరీక్షలను జనవరి 5, 2026 నుండి నిర్వహించడానికి ప్రణాళికలు చేస్తామన్నారు. ఉపకులపతి, రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, పరీక్షల నియంత్రణ అధికారి సురేష్ కుమార్, ప్రిన్సిపల్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మండలంలోని మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు డ్రాయింగ్, మ్యూజికల్ చెయిర్, రన్నింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల పట్ల వారి తల్లితండ్రులు ఏవిధమైన పద్ధతిలో నడుచుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివకృష్ణ, ఎంఈఓ తిరుపతిరెడ్డి, ఐఈఆర్‌టీలు సునిల్, సాయిలు, స్పెషల్ ఎడ్యుకేటర్ రాందాస్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, కార్యాలయ సిబ్బంది, ఎంఐఎస్ రాజు, అనిల్, పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ

**ప్రజాపక్షం/పిట్లం:**పిట్లం మండలకేంద్రంలోని సాయిగార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం మరికొన్ని రోజుల్లో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి అధికారులకు పోలింగ్ కేంద్రంలో నిర్వర్తించవలసిన విధుల గురించి పలు అంశాలను తెలియజేశారు. అదేవిధంగా వారు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
ఫొటో. అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఆకట్టుకున్న పోలీసుల కవాతు

**ప్రజాపక్షం/కుంటాల :** జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు మండలంలోని ఓల గ్రామంలో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహించారు.బైంసా సీఐ నైలు మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికల్లోఅవాంచినీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలు అదేవిధంగా బెదిరింపు లకు లోనవకుండా పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పటిష్ఠ భద్రతకల్పిస్తున్నట్లుఆయన వెల్లడించారు.ఎన్నికలు సామరస్యంగా, స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు.

# ఉత్పత్తి లక్ష్య సాధనలో రక్షణ మరవొద్దు

## జిఎం మునిగంటి శ్రీనివాస్

**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** సంస్థ నిర్దేశించిన లక్ష్య సాధనలో కంపెనీ వ్యాప్తంగా ఉద్యోగులు ఎట్టి పరిస్థితులలో రక్షణ సూత్రాలను మరువకూడదని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు. 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీరాంపూర్ లోని ఆర్కే7 గనిలో ఇన్స్పెక్షన్ కమిటీ కన్వీనర్, కార్పొరేట్ జనరల్ మేనేజర్ ఎన్విరాన్మెంట్ బి సైదులుతో కలిసి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం జిఎం మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా రక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్షణపై అవగాహన కలిగి ఉండాలని, విధులు నిర్వర్తిస్తున్నప్పుడు రక్షణ పరికరాలను తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. సంస్థ 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి దిశగా ముందుకు వెళుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆర్కే7 గని రక్షణ విషయంలోనూ, నూతన యంత్రాల వినియోగంలో సింగరేణి వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుందని కొనియాడారు. 55వ రక్షణ పక్షోత్సవాలలో గ్రూప్ వన్ విభాగంలో ప్రథమ బహుమతి, స్టవింగ్ విభాగంలో ద్వితీయ బహుమతి రావడం అభినందించదగిన విషయమని పేర్కొన్నారు. ఉద్యోగుల రక్షణ అనేది వారి ఇంటి నుండే ప్రారంభం కావాలని గుర్తు చేశారు.



మేనేజర్ తిరుపతి, కమిటీ సభ్యులు శ్రీనివాస్, దేశాయ్, మహేందర్, కమ్రుద్దీన్, సునీల్, హుస్సేన్, వెంకటస్వామి, వీరభద్రయ్య, కొట్టే కిషన్ రావు, సంతోష్ రావు, సంతన్, సారయ్య పాల్గొన్నారు.

# రెబ్బెనలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**ప్రజాపక్షం /రెబ్బెన :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భద్రతా భావం కల్పించేందుకు రెబ్బెన మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రెబ్బెన మండల సీఐ సంజయ్ ఆధ్వర్యంలో మంగళవారం రెబ్బెన, నంబల, నారాయణపూర్ గ్రామ పంచాయతీల పరిధిలో ఈ కవాతు జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలందరూ గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా జరుపుకోవాలని, ఎన్నికల వేళ ఎవరైనా గొడవలకు దిగితే ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులకు శాంతి భద్రతల పరిరక్షణే ముఖ్యమని, ఎల్లప్పుడూ ప్రజలకు తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నిబంధనలకు లోబడి వ్యవహరించాలని, ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన మండల ఎస్సై వెంకటకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణులకు, బాలింతలకు వరంగా 102 అమ్మ ఒడి సేవలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** మాతా శిశు మరణాలు తగ్గించడమే అమ్మఒడి ముఖ్య ఉద్దేశమని గర్భిణీలకు,బాలింత మహిళ కోసం జిల్లా వ్యాప్తంగా అరు 102 అమ్మ ఒడి వాహనాలు నిరంతరం సేవలు అందిస్తున్నాయని జిల్లా మేనేజర్ యశోద ఐలయ్య అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గర్భిణులకు బాలింత మహిళలకు వరంగా అమ్మ ఒడి వాహనాలు పనిచేస్తున్నాయి గర్భిణీలను ఇంటి నుండి ఆసుపత్రికి తీసుకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం వారి ఇంటికి సురక్షితంగా చేర్చడమే అమ్మ ఒడి ముఖ్య ఉద్దేశతో ప్రభుత్వం అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టిందని మాతా శిశు ఆరోగ్య కేంద్రం తో సహా వివిధ కమ్యూనిటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సేవలు అందిస్తున్నారు. తర్వాత కూడా పుట్టిన బిడ్డకు వివిధ నెలలలో ఇచ్చే టీకాల కొరకు వాహన సేవలు ఉపయోగించుకుంటున్నారు. గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తీసుకెళ్లడం ద్వారా మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఎంతో ఆసరుగా నిలుస్తుందని వారికి మరెన్నో మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య అధికారి, 102 వాహన పైలట్ జుంజుపల్లి అరుణ్, ఆశా వర్కర్లు ,గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరు లు పాల్గొన్నారు.

# నూతన ఈఎస్ఐ ఆసుపత్రి భవన నిర్మాణానికి చర్యలు

## ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**ప్రజాపక్షం /కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని ఈఎస్ఐ ఆసుపత్రికి నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఆయన ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత భవనం శిథిలావస్థకు చేరిందని, దాన్ని కూల్చివేసి దాని స్థానంలో నూతన 30 పడకల ఆసుపత్రితో పాటు డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్మాణం కోసం గత నెలలో ముఖ్యమంత్రికి ప్రతిపాదన పంపామని వెల్లడించారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఈఎస్ఐ కార్పొరేషన్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రాజీవ్ లాల్ కు ప్రతిపాదనలు పంపిందన్నారు. కేంద్ర కార్మిక శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, తాత్కాలికంగా ఆసుపత్రిని వేరే చోటకు తరలించే ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ జగన్, ఆఫీస్ సూపరిటెండెంట్ త్రిశూల, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ తిరుపతి, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు చిప్పకుర్తి శ్రీనివాస్, హనుమంత్ రావు, వలుపదాసు రమేష్, శ్రీనివాస్, సదానందం పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం డీసీపీ భాస్కర్

**ప్రజాపక్షం /జన్నారం :** రాబోయే పంచాయతీరాజ్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా జన్నారం మండలంలోని పోనాకల్ గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఆధ్వర్యంలో ఈ కవాతు జరిగింది.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకం కల్పించడం, శాంతి భద్రతలు కాపాడడం, ఎన్నికల ప్రక్రియలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడమే తమ ఉద్దేశమని తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి ఎన్నికల నియమాలను పాటించాలని కోరారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేక, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించడం, బెదిరింపులకు పాల్పడటం, కోడ్ ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, లక్షెట్టిపేట సీఐ రమణ మూర్తి, జన్నారం ఎస్సై అనూష, దండేపల్లి ఎస్సై తైసినోద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## చలి మొదలైంది.. గరం కోట్లు ఇవ్వరా..?




**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** సింగరేణిలో ప్రతి సంవత్సరం కార్మికులకు అందించాల్సిన వాన, గరం కోట్లు పంపిణీ చేయడంలో యాజమాన్యం తీవ్ర జాప్యం చేస్తోందని సిఐటియు బ్రాంచ్ కార్య దర్శి గుల్ల బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం శ్రీరాంపూర్ లో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడారు. చలికాలం ప్రారంభమై ఇన్ని రోజులు గడుస్తున్నా ఇప్పటికీ కోట్లు పంపిణీ చేయకపోవడం యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మి కులకు వీటిని ఇప్పించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. తీవ్ర చలిలో పనిచేసే కార్మికుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సంస్థ వెంటనే గరం కోట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల సెల్ ఫోన్లు, ఇతర వస్తువులు, హెల్మెట్ లు భద్రపరుచుకోవడానికి అన్ని గనుల వద్ద లాకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాలని సూచించారు.

# కలెక్టర్‌ను సన్మానించిన విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం /మంచిర్యాల టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. సోమవారం రాత్రి వరకు జరిగిన ఎన్నికల ప్రక్రియలో 20252028 సంవత్సరాలకు ఎన్నికైన ఈ కొత్త కార్యవర్గం కలెక్టర్ కు పరిచయం చేసుకుంది. అనంతరం సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఉద్యోగుల సమస్యలను, రిటైర్డ్ అయిన వారి పెండింగ్ బిల్లుల చెల్లింపుల విషయాన్ని కలెక్టర్ కు వివరించారు. అలాగే జిల్లా ట్రెజరీ అధికారి ఎస్ రాజగోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్యలను కలిసి తమ సమస్యలను దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దూస కృష్ణ, బెజ్జంకి జగన్, కోశాధికారి పి పాపారావు, సహ అధ్యక్షులు కె నాగేశ్వర్, ఉపాధ్యక్షులు బి సత్యనారాయణ, బి రాజమౌళి, కె సంపూర్ణ, కార్యదర్శులు బి శంకర్ గౌడ్, కె వైకుంఠం, సంయుక్త కార్యదర్శులు ఎల్ ప్రేమ్ రావు, కె మల్లయ్య, నిర్వాహక కార్యదర్శులు పి తిరుపతి, జె కైలాసం, పి సత్తమ్మ, బళ్ళు శంకర్లింగం, నాయకులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ పాల్గొన్నారు.



## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

### మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** క్రీడల్లోకి రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతం అవుతుందని బిజెపి సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుల స్మారకార్థం జిల్లా నాయకులు బెజ్జంకి దిలీప్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తన సొంత ఖర్చులతో గెలిచిన విజేతలకు ట్రోఫీలు, మెమొంటోలు జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి చేతుల మీదుగా అందించారు, ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, మిటట్పల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ నాయకుల స్మారకర్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఇది మొదటిసారి అని ఈ సంస్కృతి భారతీయ జనతా పార్టీ లో మాత్రమే ఉంటుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చౌదరి మహేందర్ యాదవ్ ,సతీష్, అఖిల్, స్వర్గస్తులైన నాయకుల కుటుంబ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి హక్కుల సాధన సభను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం /మంచిర్యాల రూరల్ :** బీసీ హక్కుల కోసం పోరాడి అమరుడైన సాయి ఈశ్వర చారి ఆశయసాధన సభ, రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నెల 12న జరగబోయే సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం సాయి ఈశ్వర చారి చేసిన త్యాగం మరువలేనిదని, యావత్ బీసీ సమాజం మేల్కొనాలని కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి, రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. అది జరగని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లో ప్రైవేట్ బిల్లుగానైనా బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. ప్రభుత్వం విడుదల చేసే ఉద్యోగ నోటిఫికేషన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు రాజీనామా చేసి ఉద్యమంలోకి రావాలని డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలో జరిగే ఈ కార్యక్రమానికి కుల సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, కవులు, కళాకారులు, మేధావులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఓటరు ప్రసన్నం కోసం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

**ప్రజా పక్షం/బీర్‌పూర్ :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో మా నాన్నగారు అయినటువంటి కీర్తిశేషులు భైరవేణి ఆంజనేయులు బీర్పూర్ గ్రామానికి 30 సంవత్సరాలు సేవ చేశారు అని సర్పంచ్ అభ్యర్థి భైరవేణి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఊరిలో లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి వెళ్లే దారిలో రెండు స్వాగత తోరణాలు విరాళాలు సేకరించి అలాగే కొండపై వైకుంఠ ద్వారానికి విరాళాలు సేకరించి ఆలయ అభివృద్ధికి అలాగే ఊరిలో అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని అన్నారు. మీరందరూ నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ఊరిలో శాశ్వత త్రాగునీటి సమస్య లేకుండా తీరుస్తానని అన్నారు బీర్పూర్ గ్రామ ప్రజలు ఫుట్బాల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరుకుంటున్న అన్నారు.

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** సర్పంచ్ గా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని నడికూడా గ్రామ ప్రజలందరికీ అండగా ఉండి సేవ చేస్తానని సర్పంచ్ అభ్యర్థి తూర్పు మమత రాజన్న అన్నారు. మంగళవారం ప్రచారానికి చివరి రోజు కావడంతో గ్రామంలో ప్రతి కాలనీలో విస్తృతంగా ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు.

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి మంగళవారం చివరి రోజు కావడంతో మండలంలోని ముత్యంపేట రాఘవపేట గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రచారం చేపట్టారు. మంగళవారం ముత్యంపేట సర్పంచ్ అభ్యర్థి



గౌరు నగేష్, రాఘవపేట సర్పంచ్ అభ్యర్థి తోట శ్రీనివాసులకు మద్దతుగా ప్రచారం నిర్వహించి ఓటర్లకు గత ప్రభుత్వ హయాంలో ప్రజల సంక్షేమానికి గత ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వాటిని దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు, మద్దతుదారులు తదితరులున్నారు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పుండ్ర లక్ష్మి రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగారావు ప్రచారం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ కేటాయించిన ఫుట్బాల్ గుర్తుకు ఓటేసి లక్ష్మి రెడ్డిని సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వీరి వెంట కాంగ్రెస్



నాయకులు కార్యకర్తలు మద్దతుదారులు ఉన్నారు.

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** సమస్యలతో సతమతమవుతున్న మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న మల్లాపూర్ గ్రామ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేస్తానని సర్పంచ్ అభ్యర్థి గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం చివరి రోజు కావడంతో స్థానిక కనక సోమేశ్వర ముఖద్వారం నుండి గల్లీ గల్లీకి ర్యాలీ నిర్వహించి ఓటర్లను కలుస్తూ గ్రామ



ప్రజల సేవకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పనిచేస్తానన్నారు.

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** పవిత్ర గోదావరి నది తీరాన ఉన్న వాల్గొండ గ్రామంలో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే సమస్యలను ఒక్కొక్కటిగా తీరుస్తానని అభ్యర్థి తోపారపు వసంతప్రజలకు హామీ ఇచ్చారు. మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించి బాండ్ పేపర్ పై గ్రామంలో ప్రధానంగా ఉన్న సమస్యలను ముద్రించి ప్రజలకు వివరించారు.



**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీ ఇందిరానగర్ లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూదూరి శ్రీలత రాజకుమార్ దూసుకుపోతున్నారు. శ్రీలత రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని వీధిలైట్లు కానీ డ్రైనేజీ వ్యవస్థ సిసి రోడ్డు నిర్మాణం గ్రామంలోని యువతకి అన్ని రకాలుగా కృషి చేస్తానని అలాగే అంబేద్కర్ సంఘ భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందించి అందులో నిరుద్యోగులకు ఉపయోగపడేలా పాఠ్యపుస్తకాలుగాని న్యూస్ పేపర్ కానీ అలాగే నూతన గ్రంథాలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు.



**ప్రజా పక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జెగిశెట్టి శ్రీనివాస్ బీర్పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌అభ్యర్థిగా మంగళవారం రోజున బీర్పూర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేస్తూ ఒకసారి అవకాశం ఇవ్వండి బీర్పూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.

**అందుబాటులో ఉంటా..ఆశీర్వదించండి..**

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** యువనాయకులు లింగాలసందీప్(సన్ని) ఎల్లారెడ్డిపేట సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని 17 తేదిన ఎన్నికలలో చెత్తడబ్బా గుర్తు కు ఓటు వేయాలని గ్రామమంతా కలియతిరిగి ఓట్లను అభ్యర్థించారు. పేదప్రజల సమస్యలు తనకు తెలుసునని వారికి అండగా నిలుస్తానని హామీఇచ్చారు.యువకులందరు చైతన్యవంతంగా ఆయన వెంబడి నిలుస్తుండటం గమనార్హం.



### అవకాశం కల్పిస్తే అవినీతి రహిత గ్రామంగా వంజరిపల్లె..

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ఏ రాజకీయ పార్టీలతో కానీ కనీసం ప్రచారంలో కూడా పాల్గొనని, రాజకీయ అనుభవం లేని యువకుడు మొగిలిపాలెం రాజశేఖర్. విద్యావంతుడు ఎం.ఎస్.సి పర్యావరణ శాస్త్రం అభ్యసించి గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అనుభవం కంటే మించి ఎక్కువ ఉత్సాహంగా నేను పని చేస్తానని మొగిలిపాలెం రాజశేఖర్ పేర్కొన్నారు. వంజరిపల్లె గ్రామ సర్పంచ్ అభ్యర్థి మొగిలిపాలెం రాజశేఖర్ మాట్లాడుతూ.....వంజరిపల్లె



గ్రామాన్ని స్వచ్ఛందంగా, అవినీతి రహితంగా ఉంటూ జవాబుదారీతనంగా అందరితో కలిసి ఉంటానని గ్రామ



యువత ప్రోత్సాహంతో ఒక విద్యా వంతుడిగా మీ ముందుకు వచ్చానని రాజశేఖర్ చెప్తున్నారు.

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి..**

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామాల అభివృద్ధి కోసం మం డలంలోని తర్లపాడ్, బాధనకుర్తి, రాజురా గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు పొలంపెల్లి సచిన్,గుడాల సత్తవ్వ, రాజన్న, చిన్నం రవీందర్ లను ప్రజలంతా ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.

**ఎల్లారెడ్డిపేట :** యువనాయకులు లింగాలసందీప్(సన్ని) ఎల్లారెడ్డిపేట సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉం టున్నానని 17 తేదిన ఎన్నికలలో చెత్తడబ్బా గుర్తుకు ఓటువేయాలని గ్రామ మంతా కలియతిరిగి ఓట్లను అభ్యర్థించారు. పేదప్రజల సమస్యలు తనకు తెలుసునని వారికి అండగా నిలుస్తానని హామీఇచ్చారు.

## ఎన్నికల ప్రచారం రసవత్తరం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** దశాబ్దాలుగా నివసిస్తున్న అంతర్గాం వీవింగు, స్పిన్నింగు మిల్లుల కార్మికులైన బర్మా, శ్రీలంక కాందిశీకులకు సొంత ఇంటి నంబర్లు కేటాయింపు జరగలేదని, తనను ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతి ఇంటికి గ్రామ పంచాయతి నంబరు కేటాయించేలా చేస్తానని టిటిఎస్ అంతర్గాం సర్పంచి అభ్యర్థి అలకుంట మల్లేష్ తెలిపారు. మంగళవారం ఆయన గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు.అంతర్గాం వీవింగు, స్పిన్నింగు మిల్లు కార్మిక సంఘం నాయకుడు అంగదాల నర్సింహులు, స్థానిక నాయకుడు కె.పి.రాజు, మహిళలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా టిటిఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన ఇండి బిల్లి రామకృష్ణ(విజయ్) గత 18 ఏళ్లుగా మండలంలో ప్రజా సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు.తన సొంత ఆటోలో గర్భిణులను ఉచితంగా ఆసుపత్రులకు వైద్య సేవలకై తరలిస్తున్నాడు. గోయల్‌వాడ గోదావరినది ఒడ్డున పుష్కరఘాట్ వద్ద స్నానాలకై వచ్చిన భక్తుల సౌకర్యార్థం షెడ్లు నిర్మించారు. మిల్లు కార్మికులైన రామకృష్ణ తల్లిదండ్రులు శ్రీలంక, బర్మా కాందిశీకులు. కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాల్లో ఆయన ఉత్సాహంగా పాల్గొంటున్నాడు. ప్రస్తుత సర్పంచి ఎన్నికల్లో అభ్యర్థిగా పాల్గొంటున్నాడు. మంగళవారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు.

## ఉద్యోగుల భద్రతకే ప్రథమ ప్రాధాన్యం

**ప్రజాపక్షం /మందమర్రి :** 56వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ గనిలో అధికారులు విపులంగా తనిఖీలు నిర్వహించారు. సింగరేణి సంస్థ సేఫ్టీ కమిటీ కన్వీనర్, కార్పొరేట్ ఎస్టేట్ జిఎం లక్ష్మి పతి గౌడ్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణతో కలిసి గనిని సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మి పతి గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ రక్షణలో భాగస్వాములు కావాలని, అధికారులు అమలు చేస్తున్న సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలు నివారించబడటమే కాకుండా సంస్థ ప్రతిష్ట మరింత పెరుగుతుందని తెలిపారు. పనిగంటలు వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడం ద్వారా సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఏరియా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగులు ఆధునిక రక్షణ పరికరాలను ఉపయోగించి రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. సింగరేణిలో తొలిసారిగా కేకే ఓసి గనిని మహిళా ఉద్యోగులతో పూర్తి షిఫ్ట్ నడిపే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. గనుల్లో అనుకోకుండా జరిగే ప్రమాదాల్లో అందించే ప్రథమ చికిత్సపై ప్రత్యేక బృందం అవగాహన కల్పించింది. కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఏఐటియుసి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, బొల్లం శ్రీనివాస్, స్వీటీ వీరన్న, లక్ష్మి రాజు, డాక్టర్ నాగేశ్వరరావు, పులిపాక అభిలాష్, వాసిఫుద్దీన్, రహీముద్దీన్, వంశీధర్, రామరాజు ఉన్నారు.

### విప్లవాత్మక చట్టాలతో పాటుపడ్డ నేత సోనియా గాంధీ

**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ రాష్ట్ర ప్రధాత, జాతీయ కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మరియు కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. ఇందిరా చౌక్ వద్ద కేక్ ను చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ,కార్పొరేషన్‌కాంగ్రెస్‌అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులతో కలిసి కట్ చేసి నాయకులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణమాట్లాడుతూ సోనియా గాంధీ 2004 నుంచి 2014 వరకు యూపీఏ చైర్‌పర్సన్‌గా ఉండి ఆనాడు ప్రధాన మంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో ఈ దేశంలో ఎన్నో విప్లవత్మకమైన కార్యక్రమాలు విప్లవాత్మకమైన చట్టాలు తీసుకొచ్చి ఈ దేశ అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారు.డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశం ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికి వందేమాతరం ను తెర పైకి తీసుకువచ్చినారు.సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఆరేపల్లి మోహన్, కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, అరుణ్ కుమార్, మడుపు మోహన్, పహాడ్, తదితరులున్నారు.

## చలి తీవ్రతతో గుండె పోటు ప్రమాదం

**ప్రజాపక్షం/కరీంనగర్:** చలి తీవ్రతతో నరాలు కుంచించుకపోయి గుండెపై ఒత్తిడి పెరగడం కారణంగా గుండె పోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని మెడికవర్ వైద్యులు తెలిపారు. మంగళవారం మెడికవర్ ఆసుపత్రిలో సీజన్‌లో వచ్చే గుండె జబ్బులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, మిగతా సీజన్‌ల కంటే చలికాలంలో నీళ్లు తక్కువగా తాగడం వల్ల రక్తం చిక్కబడడం, ఆస్తమా, స్మోకింగ్‌తో ఊపిరితిత్తుల దారులు మూసుకుపోయి గుండెపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. అదే విధంగా రక్తం చిక్కబడడం, రక్తసరఫరాలో ఇబ్బందుల వల్ల గుండెకు ఆక్సిజన్ అందక గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదముందన్నారు. గుండె వ్యాధిగ్రస్తులు ప్రమాదకర చలిలో బయటకు వెళ్లకూడదని సూచించారు. ఈ సీజన్‌లో షుగర్ పేషెంట్లు పొల్యూషన్ తీవ్రత కారణంగా ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా షుగర్, కిడ్నీ, బీపీ, కేన్సర్, టీబీ వ్యాదితో బాధపడే వారు పొల్యూషన్‌కు దూరంగా ఉంటూ తగినంత నీరు తాగుతూ, వ్యాయామం చేస్తూ వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో కార్డియాలజిస్టులు డాక్టర్ వాసుదేవ రెడ్డి, డాక్టర్ అనీష్ పబ్బ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, ఆపరేషన్ మేనేజర్ సాయిచరణ్, హెచ్ఆర్ మేనేజర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్‌దే విజయం

ప్రజాపక్షం/కరీంనగర్: సర్పంచ్ నుంచి మొదలుకొని ఎంపీటీసీ, జెడ్పిటిసితో పాటు ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి సుపరిపాలన గ్రామాలకు శ్రీరామరక్ష అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఇక కనుమరుగవుతాయని ఆరోపించారు. ఇక ఆయా పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని బిఆర్ఎస్ బిజెపి దుకాణం బంద్ కాబోతుందని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో గ్రానైట్ పరిశ్రమ పేరిట గత బిఆర్ఎస్ పాలకులు కోట్లాది రూపాయల దోచుకుతిన్నారని మండిపడ్డారు. కరీంనగర్ లోని ఓ హోటల్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలిచాల రాజేందర్ రావు మాట్లాడారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కరీంనగర్ రూరల్ మండలం కొత్తపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూపర్ సుపరి పాలన అందిస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలం కొత్తపల్లి మండలంలో 20 గ్రామాల్లో కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థులను ప్రజల అత్యధిక మెజార్టీతో గెలిపించడం ఖాయమని తాను పర్యటించిన సమయంలో ఇదే విషయాన్ని ప్రజలు వెల్లడించారని తెలిపారు. బావు పేటను గత బిఆర్ఎస్ పాలకులు గ్రానైట్ పేరిట అడ్డగా మార్చుకొని కోట్లాది రూపాయలు దోపిడీకి పాల్పడ్డారని మండిపడ్డారు. కరీంనగర్ నియోజకవర్గంలో బద్ది పెల్లి బహుదూర్ఖాన్పేటలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ గడ్డను కాంగ్రెస్ అడ్డగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ జెడ్పిటిసి ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీదే విజయం ఖాయమని కరీంనగర్ ను కాంగ్రెస్ అడ్డాగా తీర్చిదిద్దుతామని రాజేందర్ రావు వెల్లడించారు. కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాల్లో అన్ని గ్రామాలను సందర్శించానని సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను అత్య



ధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు స్పష్టం చేశారని రాజేందర్ రావు తెలిపారు. సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని అత్యధికంగా సర్పంచ్ స్థానాలను సాధించి తీరుతామని పేర్కొన్నారు.

## తిమ్మాపూర్‌లో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం నుంచి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 9వ తేది నుంచి 11వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 11వ తేది గురువారం రోజున పద్మావతి అలివేలుమంగ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరుగునని, అదేరోజు గ్రామంలో జాతర జరుగుతుందని జాతర సందర్భంగా మధ్యాహ్నం 12గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అనేక మంది పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని స్వామి ఆశీర్వాదాలు పొందాలని వారన్నారు.

## ముగిసిన సర్పంచ్ ఎన్నికల ప్రచారం

### పోలింగ్‌కు సిద్ధమైన గ్రామాలు

ప్రజాపక్షం/ఎడపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బోధన్ డివిజన్‌లో ఈ నెల 11న జరగనున్న తొలి విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్‌కు 44గంటల ముందు ప్రచారాన్ని నిలిపివేయాల్సి ఉండటంతో, గత కొన్ని రోజులుగా గ్రామాల్లో నెలకొన్న ఎన్నికల సందడి, కోలాహలం ఒక్కసారిగా తెరపడింది. ప్రచారం ముగింపునకు చివరి రోజు కావడంతో, సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి యుద్ధ ప్రాతిపదికన ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులు ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా తమ విజయానికి సహకరించాలని కోరుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను మరోసారి వివరించారు. కొన్నిచోట్ల ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు సంధించి, ప్రచారాన్ని మరింత హోరాహోరిగా మార్చారు. సాయంత్రం ఐదు గంటలు కాగానే ప్రచార వాహనాల శబ్దాలు, మైకుల మోతలు నిలిచిపోయాయి. ఈ సమయం తరువాత బహిరంగ ప్రచారాలు, సభలు ఊరేగింపులు నిర్వహించడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకి వస్తుందని అధికారులు స్పష్టం చేయడంతో అభ్యర్థులు బహిరంగ ప్రచారాన్ని పూర్తిగా నిలిపివేశారు. అయితే అభ్యర్థులకు నేరుగా కలవకుండా కేవలం అంతర్గత సమావేశాలు, వ్యక్తిగత పలకరింపుల ద్వారా ఓటర్లను కలుసుకునే అవకాశం ఉంటుంది. ప్రచారం ముగిసిన నేపథ్యంలో, ఇప్పుడు అధికారులు పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లపై పూర్తిగా దృష్టి సారించారు. నేటి నుంచే పోలింగ్ స్టేషన్లలో సామాగ్రి, భద్రతా సిబ్బందిని నియమించే ప్రక్రియ మొదలవుతుంది.

## కిక్ బాక్సింగ్‌లో ఇంటర్ విద్యార్థినికి రాష్ట్రస్థాయి స్వర్ణం



ప్రజాపక్షం/దిలావర్‌పూర్ : దిలావర్పూర్ మండల కేంద్రానికి చెందిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ(కెజిబివి) పాఠశాలకు చెందిన విద్యార్థినులు క్రీడారంగంలో తమ అసాధారణ ప్రతిభను నిరూపించుకుంటున్నారు.పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.అక్షయ ఇటీవల రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈనెల 6వ,7వ తేదీలలో సంగారెడ్డిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటోల్లో అక్షయ పాల్గొంది.రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన బలమైన ప్రతర్థులను ఎదుర్కొని,రింగ్‌లో తన పోరాట పటిమను చాటుతూ అక్షయ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం(స్వార్ణం) గెలుచుకుంది.రాష్ట్రస్థాయిలో ఈ ఘన విజయం సాధించడం ద్వారా ఎం.అక్షయ ఇప్పుడు త్వరలో జరగబోయే జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థినులు జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం దిలావర్‌పూర్ ప్రాంత విద్యా సంస్థలకు గర్వకారణం.అక్షయ విజయంపై కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిణి,వ్యాయామ ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది,తలిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఎం.అక్షయ జాతీయస్థాయిలోనూ మెరుగైన ఫలితాలు సాధించి,పాఠశాల,రాష్ట్రం కీర్తిని మరింత పెంచాలని వారు ఆకాంక్షించారు.

## ఎన్నికల నియమావళిని అందరూ పాటించాలి

### పోలీస్ కమీషనర్ సాయి చైతన్య

ప్రజాపక్షం/బోధన్: ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మొదటి విడత నిర్వహణలో భాగంగా బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని పోలీస్ కమీషనర్ నిర్వహించారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నిర్ధిష్ట దూరంలో మార్కింగ్ చేయించి ప్రచారం, గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదరగొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి వీలు లేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టలను పకడ్బందిగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు తెలియచేశారు. ఎన్నికల రోజు సిబ్బంది తెల్లవారు జామునే తమకు కేటాయించిన పోలింగ్ బూత్‌లో సక్రమమైన విధులు నిర్వహించాలని, ఎన్నికల తరువాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం మొత్తం పూర్తి అయ్యే వరకు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని విధి నిర్వహణలో ఎలాంటి లోపాలు లున్న ఆ సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నిజామాబాద్ జిల్లాలో వినూత్నం... మా ఓట్లు అమ్మబడవు అని ఫ్లెక్సి ఏర్పాటు

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా మోస్రా మండలం గోవూర్ గ్రామానికి చెందిన నవీన్ రెడ్డి స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల హడావుడిలో వినూత్నంగా వ్యవహరించాడు. ఇంటి ముందు ఏకంగా ఫ్లెక్సీని ఏర్పాటు చేసి మా ఇంట్లో ఎవరి ఓట్లు అమ్మబడవు... సర్పంచ్, వార్డు మెంబర్‌గా పోటీ చేసే అభ్యర్థులు మమ్మల్ని ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకండి.. మేము నిజాయితీగా గ్రామ అభివృద్ధికి పాటుపడే నాయకునికి మా ఓటును వేస్తాము అని స్పష్టంగా తెలియచేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఓటర్లకు డబ్బు, మద్యం వంటి ప్రలోభాలు పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెతుతున్న నేపథ్యంలో నవీన్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. గ్రామ అభివృద్ధికి మాత్రమే తమ ఓటును వినియోగిస్తా



మనే తమ సంకల్పాన్ని ఆయన ఈ ఫ్లెక్సీ ద్వారా బలంగా చాటారు. ఈ వినూత్న ప్రయత్నం గురించి నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసమే మా ఓట్లు వేస్తాము. మార్పు నాతోనే మొదలవ్వాలి అనే దృఢ సంకల్పంతో ఈ ప్రయత్నం చేస్తున్నాను. కనీసం కొందరిలోనైనా దీని ద్వారా మార్పు వస్తే బాగుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చే శారు.

## విజయ్ దివస్ వేడుకలు



ప్రజాపక్షం/కరీంనగర్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశానుసారం నగర బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలను నేడు తెలంగాణ చౌక్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు లు హాజరై తెలంగాణ తల్లిచిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గులాబీ రంగుకల గాలి బెల్లున్లను గాలి లోకి వదిలారు. అనంతరం కోర్టు చౌరస్తా లో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర బిఆర్ఎస్వి అధ్యక్షులు బొంకురి మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల స్థలాలలో అవకతవకలు

ప్రజాపక్షం/ముస్తాబాద్ : ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో బిజెపి నాయకుడు మీసా శంకర్ గ్రామపంచాయతీ దగ్గర విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి గత పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ముస్తాబాద్ మండల స్థానికులకు భూమిలేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు కేటాయించారు. కానీ వారు ఆర్థిక ఇబ్బందులతో ఇల్లు కట్టుకోలేకపోయారని ఇప్పుడు ఆ స్థలాలలో ఎక్కడి నుండో వచ్చిన స్థానికేతరులు పట్టాలు లేకుండా అక్రమంగా ఇల్లు నిర్మించు కున్నారని అన్నారు.ఈ నిర్మాణాలకు గ్రామపంచాయతీ సిబ్బంది డబ్బులు తీసుకొని సహకరించారని ఆవేదన చెందారు.జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామపంచాయతీ అధికారులపై చర్యలు తీసుకొని స్థానిక నిరుపేదలకు స్థలాల కేటాయించాలని కోరారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ సెక్రటరీని వివరణ కోరగా ఇందిరమ్మ కాలనీ అక్రమ నిర్మాణాలపై తమ దృష్టికి ఎవరు తీసుకు రాలేదని ఎవరైనా కంప్లైంట్ ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు.

## భూసేకరణపై గ్రామ సభ

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా భూసేకరణపై భూయజమానుల పునరావాసం,పునరుపాధికై జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో మంగళవారం రెండవ విడత గ్రామ సభ నిర్వహించారు.దేవస్థాన అభివృద్ధి లో భాగంగా ఆలయ విస్తరణకై భూయజమానులు సహకరించాలని కోరారు.తహసీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్, ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాస్,ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,భూయజమానులు పాల్గొన్నారు.